లోకాన్ని మార్చే శక్తి మహిళలకే ఉంది

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

కేక్ కట్ చేస్తున్న మంత్రి కొండా సురేఖ

వరంగల్‌చౌరస్తా, మార్చి 8: లోకాన్ని మార్చే శక్తి మహిళలకు మాత్రమే ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎంజీఎం అకాడమిక్ హాల్‌లో ఐఎన్‌టీయూసీ నర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె నర్సింగ్ ఆఫీసర్స్‌తో కలిసి కేక్ కట్ చేశారు. తర్వాత నర్సింగ్ ఆఫీసర్లకు బ్యాడ్జీలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వైద్య రంగంలో సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాయిని మాట్లాడుతూ వైద్య రంగంలో నర్సింగ్ ఆఫీసర్స్ సేవలు వెలకట్టలేనివన్నారు. తర్వాత మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాయిని దంపతులను నర్సింగ్ ఆఫీసర్స్ ప్రతినిధులు సత్కరించారు. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఆర్ఎంవోలు శ్రీనివాస్, మురళి పాల్గొన్నారు. కాగా, తన భర్త భౌతిక దాడులు చేస్తున్నాడని కమలాపురం మండలకేంద్రానికి చెందిన రేణుక ఎంజీఎం దవాఖానకు వైద్యం కోసం వచ్చి మంత్రి ఎదుట తన గోడు వెల్లబోసుకుంది. ఈ సందర్భంగా సురేఖ ఆమెను ఓదార్చి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

హుండీలో చెల్లని చెక్కు వేసిన కాంగ్రెస్ నాయకుడు

వరంగల్, మార్చి 8 : మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులు తమ స్తోమత మేరకు హుండీలో డబ్బులు మొక్కుగా వేస్తుంటారు. అయితే ములుగు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి మాత్రం చెల్లని చెక్కును అమ్మ వార్లకు కానుకగా హుండీలో వేశాడు. 08-06- 2022 తేదీతో రూ.రెండు లక్షల విలువైన ఎస్‌బీఐ చెక్కును వంగ రవి అమ్మవార్ల హుండీలో వేశాడు. హనుమకొండలో హుండీలను లెక్కిస్తుండగా, ఈ చెల్లని చెక్కు లభించింది. కాగా, ములుగు ఉప సర్పంచ్ సుమలత భర్త, కాంగ్రెస్ బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు, మంత్రి సీతక్క ముఖ్య అనుచరుడు రవి ఈ చెల్లని చెక్కును హుండీలో వేయడం చర్చనీయాంశంగా మారింది.

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను కలిసిన జబ్బార్

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను సత్కరిస్తున్న జబ్బార్

కరీమాబాద్, మార్చి 8: వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ సాయబ్‌ను ఖిలావరంగల్ ఈద్గా అధ్యక్షుడు ఎంఏ జబ్బార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖిలావరంగల్ ఈద్గా, ఖబ్రస్తాన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మగ్దూం, హసన్‌అలీబేగ్, మాషుఖ్, మహబూబ్‌జానీ, చాంద్, ఆరిఫ్ పాల్గొన్నారు.

ఏపీపీగా బాధ్యతలు స్వీకరించిన నందిరాం నాయక్

పోచమ్మమైదాన్, మార్చి 8 : వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లోని కార్యాలయంలో ఆయన గతంలో పనిచేసిన ఏసీపీ బోనాల కిషన్ నుంచి చార్జ్ తీసుకున్నారు. కాగా, సీఐడీలో డీఎస్పీగా పనిచేస్తున్న నందిరాం నాయక్‌ను బదిలీ చేస్తూ, వరంగల్ ఏసీపీగా నియమించారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

టెన్నిస్ పోటీల నిర్వహణ అభినందనీయం

హనుమకొండ, మార్చి 8 : వరంగల్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం సుబేదారిలోని వరంగల్ క్లబ్‌లో జరిగిన జాతీయ స్థాయి పురుషుల ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో విజేతలకు రూ. లక్ష అందజేసినట్లు వరంగల్ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రావు తెలిపారు. టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్లా మురుగన్, కోశాధికారి రవీంద్రనాథ్, స్టేట్ ఈసీ మెంబర్ బాబూరెడ్డి పాల్గొన్నారు.

లా కళాశాల హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా సురేశ్

హనుమకొండ, మార్చి 8 : ఆర్ట్స్ కళాశాల కామర్స్ విభాగంలో పనిచేస్తున్న సురేశ్‌ను యూనివర్సిటీ లా హాస్టల్, పీజీ హాస్టల్ (సుబేదారి పీజీ కాలేజ్) జాయింట్ డైరెక్టర్‌గా నియమిస్తూ కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ సురేశ్ ఈ పదవిలో కొనసాగుతారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

VEHICLES FOR SALE

★AP36AT7382 Hymath Mohammad MARUTHI DZIRE Tour Diesel 5 Seater 2012, TS04EB-1575 SD Kalam MARUTHI SWIFT VDI Diesel 5 Seater 2014, గమనిక: ప్రకటన తేదీ నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తింపును. Auction Date: 09-03-2024, Venue: Shriram Auto Mall India Ltd., Warangal. Cont: Shriram Finance Limited, D.No. 24-7-29, 1st Floor, Fathima Complex, Kazipet. 9989809938, 9989313186.
NTW-14028

HMDA & RERA PLOTS

★3-5 సంపత్సరాలలో Future City భువనగిరిలో 200 ఎ|| AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోస్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

CHANGE OF NAME

I, YAKHOOBUNNISA BEGUM, W/o. TAHER HUSSAIN (New Name), previously called YAKHOOBUNNISA (Old Name), R/o. H.No. 16-11-382, Chintal, K.M. College, Warangal Dist-506007, T.S., India. solemnly declare.

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

హనుమకొండ : వేయిస్తంభాల గుడిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కుటుంబ సభ్యులు

వేయిస్తంభాల గుడిలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

సుబేదారి : వేయిస్తంభాల దేవాలయంలో నీపీ అంబర్ కిశోర్ ఝా

పోచమ్మమైదాన్ : ములుగురోడ్డులోని సప్తధామంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మార్మోగిన శివనామస్మరణ

- ఘనంగా మహా శివరాత్రి వేడుకలు
- భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు
- వైభవంగా శివపార్వతుల కల్యాణం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: మహా శివరాత్రిని పురస్కరించుకొని వరంగల్, హనుమకొండ జిల్లాల్లో శుక్రవారం శివనామస్మరణ మార్మోగింది. ఈ సందర్భంగా వేకువ జాము నుంచే భక్తులతో శివాలయాలు కిక్కిరిసిపోయాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. జాగరణ ఉన్న భక్తుల కోసం నిర్వాహకులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వరంగల్ దేశాయిపేట సాయిధాం ఆవరణలో ఉన్న కైలాసగిరి శివాలయంతోపాటు కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వర రంగనాథ స్వామి, భక్తమార్కండేయ ఆలయం, ఓరుగల్లు కోటలోని స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయాల్లో మంత్రి కొండా సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ ములుగురోడ్డులోని సప్తధామంలో శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం జరిపించారు. పర్వతగిరి మండలకేంద్రంలోని పర్వతాల శివాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఉషా దంపతులతోపాటు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ రుద్రాభిషేకాలు నిర్వహించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వద్దిరాజు వెంకటేశ్వర్లు, గట్టు మహేశ్‌బాబు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కేంద్ర పురావస్తు శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ జాన్‌వత్‌శర్మ, నీపీ అంబర్ కిశోర్‌ఝా స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం 6:50 గంటలకు రుద్రేశ్వరి-రుద్రేశ్వరుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పద్మాక్షి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వద్దిరాజు వెంకటేశ్వర్లు పట్టువస్త్రాలు అందజేశారు. దేవాదాయశాఖ ఏసీ రాముల సునీత, సంజీవరెడ్డి, ఈవో వెంకటయ్య ఏర్పాట్లు పర్యవేక్షించారు. అర్చకులు నాగిళ్ల షణ్ముఖశర్మ, మణికంఠశర్మ, పెండ్యాల సందీప్‌శర్మ, పెండ్యాల సందీప్‌శర్మ, ప్రణవ్ పూజలు నిర్వహించారు. కాగా, భక్తులు అధిక సంఖ్యలో వీఐపీ క్యూలైన్‌లో వెళ్లడంతో తొక్కిసలాట జరిగింది. పోలీసులు సైతం చేతులెత్తేశారని భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. నడికూడ మండలం వరికోల్ గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశమై రానున్న పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. వేలేరు మండలం గట్టుమల్లన్న స్వామి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కమలాపూర్ మండలంలో శివాలయాలను హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దర్శించుకున్నారు. భీమదేవరపల్లి మండలం ముత్తారంలోని అతి ప్రాచీన త్రికూటాలయం, వంగరలోని కైలాస క్షేత్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పూజలు చేశారు. సంగెంలోని సంగమేశ్వరాలయంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు పూజలు చేశారు.

పులకించిన ఐనవోలు

ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం శివనామస్మరణతో పులకించిపోయింది. మల్లికార్జునస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సింహ వాహన సేవను వైభవంగా నిర్వహించారు. ఒగ్గుపూజరులు పెద్ద పట్నం వేశారు. ఈవో నాగేశ్వర్‌రావు, డీసీపీ రవీందర్, ఏసీపీ పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై శివనామస్మరణ

మడికొండ మెట్టుగుట్ట దేవస్థానం శివనామస్మరణతో మార్మోగింది. తెల్లవారుజామున 3 గంటల నుంచే భక్తులు క్యూలైన్‌లో వేచి ఉండి స్వామికి అభిషేకాలు నిర్వహించారు. రాత్రి శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మొదటి అడిషనల్ జూనియర్ జడ్జి ప్రవంతి, అడిషనల్ కలెక్టర్లు మహేందర్‌జీ, సంధ్యారాణి అభిషేకం నిర్వహించారు. కాగా, మెట్టుగుట్టకు వచ్చిన భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నామని పలువురు ఆరోపించారు. పార్కింగ్ మొదలు ప్రతీది అధిక రేట్లు వసూలు చేయడంతో భక్తులు తీవ్రంగా మండిపడ్డారు. కారు పార్కింగ్ రూ.100, బైక్ రూ.50, కొబ్బరికాయలు, ప్రసాదంపై రూ.10 నుంచి రూ.15 పెంచి విక్రయిస్తున్నారని, ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కాశీవిశ్వేశ్వరాలయంలో జలాభిషేకం చేస్తున్న భక్తులు

పర్వతగిరి : శివాలయంలో ఆలయ వైర్మన్ ఎర్రబెల్లి దయాకర్‌రావు దంపతులు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

వేలేరు : గట్టు మల్లన్న స్వామి వారికి పట్టు వస్త్రాలను తీసుకు వస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఐనవోలు: సింహ వాహన సేవలో పాల్గొన్న ఈవో, అర్చకులు

అలరించిన ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చిత్రంలో రాకేశ్‌రెడ్డి తదితరులు

హనుమకొండ, మార్చి 8 : మహా శివరాత్రి సందర్భంగా ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో జరిగిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం అలరించింది. ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో సాయంత్రం 6గంటలకు ప్రారంభమైన వేడుకల్లో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు రాధామనోహర్‌దాస్ ప్రసంగించారు. సినీగాయకుడు వందేమాతరం శ్రీనివాస్ పాటలు ఉర్రూతలూగించాయి. రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. సాంస్కృతిక రంగంలో ఓరుగల్లుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జోరిక రమేశ్ పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : ముత్తారంలోని శివాలయంలో పూజలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

నడికూడ : వరికోల్‌లో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస రెడ్డి

మెట్టుగుట్టపై దర్శనం కోసం క్యూలో భక్తులు

శివపార్వతి కల్యాణంలో పాల్గొన్న రైతుబంధు సమితి అధ్యక్షురాలు లలితాయాదవ్

ఘనంగా మహిళా దినోత్సవం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరిగాయి. నిట్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి ప్రారంభించారు. ఇస్రో డిప్యూటీ డైరెక్టర్ మంజు శర్మ ప్రసంగించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలదే కీలకపాత్ర అని ఉద్ఘాటించారు. స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ శ్రీనివాసాచార్య మహిళా సాధికారతపై 'ఓపెన్ మైక్' సెషన్ నిర్వహించారు. అలాగే, హనుమకొండలోని తన కార్యాలయంలో డీఎంహెచ్‌వో సాంబశివరావు కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులను సన్మానించారు. అదనపు డీఎంహెచ్‌వో మదన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో యాకూబ్ పాషా, పీవోడీటీటీ డాక్టర్ లలితాదేవి పాల్గొన్నారు. సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ విజయ్‌చందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ పాల్గొన్నారు. నర్సంపేటలోని ద్వారకపేట సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పలువురు మహిళలను సత్కరించారు. చెన్నారావుపేటలో ఆశా జ్యోతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా అధికారులు, సంఘం నేతలను సన్మానించారు. ఖానాపురంలోని పీహెచ్‌సీలో వైద్యురాలు రుచిత, ఎంపీటీసీలు కవిత, భారతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కాశీబుగ్గ 18వ డివిజన్ తెలంగాణ జంక్షన్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే, వరంగల్ 3వ డివిజన్ ఆరెపల్లిలోని ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. అలాగే, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎస్ వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎర్ర బెల్లి సువర్ణ, గైనకాలజిస్ట్ సుమిత్ర తిప్పని, ప్రతిమ దవాఖాన డైరెక్టర్ డాక్టర్ తిప్పని అవినాష్, విద్యార్థులు పాల్గొన్నారు. వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లను సీఐ మల్లయ్య సన్మానించారు.

మడికొండ : ఇండస్ట్రియల్ పార్కులో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొంటున్న మహిళలు

హనుమకొండ చౌరస్తా : నిట్‌లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఇండస్ట్రీయల్ పార్కులో...

మడికొండ: మడికొండ శివారు ఇండస్ట్రీయల్ పార్కులోని తేజస్వి అపెరల్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం మహిళలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ యజమాని కోడం సుకన్య, తాటికొండ లలిత, బండి రజిత, మామిడాల రజిత, ఇరుకుళ్ల ఉమారాణి, ఖాజాబీ, లక్ష్మి, నీరజ, నాగమణి, సువర్ణ, సరతి, అనూష, గీత పాల్గొన్నారు.

సన్నూరులో బాలిక మృతి

రాయపర్తి, మార్చి 8: సన్నూరు గ్రామంలోని ఎస్సీకాలనీకి చెందిన ఐదేళ్ల బాలిక శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వీఆర్ఏ చినపాక రవికిరణ్ దంపతులు వ్యక్తిగత పనులు నిమిత్తం బయటకు వెళ్లారు. వారి కుమార్తె శ్రాన్ విదియా(5) ఇంట్లో ఆడుకుంటోంది. పనులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి శ్రాన్ విదియా విగతజీవిగా పడి ఉంది. అయితే, బాలిక విద్యుదాఘాతంతో మృతి చెంది ఉంటుందనే అనుమానాలు రేకెత్తిస్తుండగా, మూర్ఛవ్యాధి వల్లే మరణించొచ్చని మరికొందరు భావిస్తున్నారు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు..

నర్సంపేట రూరల్, మార్చి 8: తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతిచెందిన ఘటన గురిజాలలో శుక్రవారం సాయంత్రం జరిగింది. గ్రామానికి చెందిన మర్ద సాంబయ్య(65) శివారులోని తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా మోకు జారి కిందపడ్డాడు. తల, చేతులు, కాళ్లకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు నర్సంపేటలోని జిల్లా దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే సాంబయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

సాహిత్య(ఫైల్)

హసన్‌పర్తి, మార్చి 8: ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన భీమారంలో శుక్రవారం జరిగింది. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్లకానిపర్తికి చెందిన వలుగుల సాహిత్య(17) భీమారంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. పరీక్షలు సరిగా రాయలేదని రెండు రోజులుగా మనస్తాపం చెందింది. ఈనేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున సూసైడ్ నోట్ రాసి కళాశాల భవనం నుంచి కింద దూకింది. కళాశాల యాజమాన్యం ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న విద్యార్థి కుటుంబ సభ్యులు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో వచ్చి కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. దీంతో పోలీసులు శాంతింపజేశారు. అనంతరం మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఇంటికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

వరంగల్, మార్చి 8 : మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ ఇంటికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం వెళ్లారు. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటు కోసం సీతారాం నాయక్ పోరాటం చేశారని అభినందించారు. సీతారాం నాయక్‌ను బీజేపీలోకి ఆహ్వానించారు. కాగా, కేంద్ర మంత్రి తన ఇంటికి రావడం సంతోషంగా ఉందని,సీతారాంనాయక్ తెలిపారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు. కాగా, భద్రకాళీ అమ్మవారిని మంత్రి కిషన్‌రెడ్డి కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు.

కేయూ దూరవిద్య ప్రవేశాలకు నోటిఫికేషన్

హనుమకొండ చౌరస్తా, మార్చి 8 : కేయూ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్రవేశాల నోటిఫికేషన్ బ్రోచర్‌ను వీసీ రమేశ్ విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో ఆవిష్కురించారు. డిగ్రీలో మూడు సంవత్సరాల బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ, బీఎల్ఐఎస్సీతో పాటు పీజీలో ఎంఏ, ఎంకాం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎమ్మెస్సీ, ఎంఎల్ఐఎస్సీ, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు గడువు ఈ నెల 26వ తేదీ అని తెలిపారు. రూ.300 అపరాధ రుసుంతో 30 వరకు అవకాశం ఉందని ఆచార్య రామచంద్రం వెల్లడించారు. వివరాలకు www.sdlceku.co.in సంప్రదించాలని కోరారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి, డీన్ సోషల్ సైన్సు మనోహర్, యూజీసీ కోఆర్డినేటర్ మల్లికార్జున రెడ్డి, డెవలప్‌మెంట్ ఆఫీసర్ వాసుదేవ రెడ్డి, మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సదానందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అరూరి రమేశ్ పరామర్శ

పర్వతగిరి, మార్చి 8 : ఇటీవల మండలంలోని మోత్యాతండాకు చెందిన భూక్యా రవి విద్యుదాఘాతంతో మృతి చెందగా, శుక్రవారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేశ్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట ఎంపీపీ కమల, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, పంతులునాయక్, మాజీ సర్పంచ్‌లు సంతోష్, విజయ్, జ్యోతీరవి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, మార్చి 8 : హనుమకొండ, వరంగల్ జిల్లాలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, గూడెప్పాడ్, తిరుమలగిరి, మల్కపేట, కొత్తగట్టు, కామారం, శాయంపేట మండలంలోని శాయంపేట, మైలారం, పత్తిపాక, ఆరెపల్లిలో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నారు. అలాగే, దామెర మండలంలోని వెంకటాపురం, దామెర, ల్యాదెళ్ల, సింగరాజుపల్లి, ఓగ్లాపూర్, తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లి, దమ్మన్నపేటతోపాటు చెన్నారావుపేట మండలంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, నడికూడ మండలంలో ఉదయం 7:30 నుంచి 10.30 గంటల వరకు, హసన్‌పర్తి మండలంలో ఉదయం 8.30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

గ్యారెంటీల అమలుపై దృష్టిపెట్టాలి

మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఫిబ్రవరి 8 : ఆరు గ్యారెంటీ అమలుపై కాంగ్రెస్ ప